కళ్లముందు ప్రగతి..మీ ముందు గాంధీ

● ఆత్మీయ సమావేశంలో విప్ గాంధీ

మియాపూర్, నవంబర్ 19 : ఏండ్ల తరబడి పురోగతికి నోచుకోని నియోజకవర్గాన్ని పదేండ్లలోనే విశేష ప్రగతి పథంలో నడిపించినట్లు విప్ అరెకపూడి గాంధీ అన్నారు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల తోడ్పాటుతో చేసిన అభివృద్ధితో ప్రజల ముందుకు తాను వచ్చినట్లు వారి పూర్తి మద్దతును కోరుతున్నట్లు పేర్కొన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్ వాసులతో ఆత్మీయ సమావేశంలో విప్ గాంధీ పాల్గొన్నారు. వివేకానందనగర్ డివిజన్‌కు చైతన్య నగర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు మాజీ కార్పొరేటర్ రంగారావు, పార్టీ నేత నాయినేని చంద్రకాంత్‌రావుల ఆధ్వర్యంలో విప్ గాంధీల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లో జరిగిన గ్యార్మీ షరీఫ్ వేడుకలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలసి విప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ కళ్లముందు కనపడుతున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని, మరింత ముందుకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఏడాదిలో 330 రోజులు ప్రజల సేవలోనే ఉన్నానని, ఏదో ఒక సమస్యపై పని చేసానని, మున్ముందూ

నాగార్జున హోమ్స్ వాసులతో సమావేశంలో విప్ గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

తన సేవలను కొనసాగిస్తానని గాంధీ స్పష్టం చేసారు. అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ప్రతిపక్ష మాటలు ఆచరణ సాధ్యం కాని హామీలతో మోసపోవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల నేతలు పాల్గొన్నారు .

పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ఎంతో అవసరం

మాదాపూర్, నవంబర్ 19: కార్యకర్తలే పార్టీకి బలోపేతమని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ కాలనీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 100 మందికి పైగా యువకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని, 9 ఏండ్ల పాలనలో 100 ఏండ్ల సుస్థిరతను సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో గ్యార్మీ షరీఫ్ వేడుకలలో విప్ గాంధీ, కార్పొరేటర్ దొడ్ల

కుటుంబ సభ్యుడిగా మీ ముందుకొచ్చా..

● బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ
● గాంధీకి మద్దతుగా ప్రచారం..

మియాపూర్, నవంబర్ 19 : పదేండ్లుగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించానని కుల మతాలకు అతీతంగా ప్రతి ఇంటి సభ్యుడిగా మరో మారు వారి ఆశీర్వాదం కోరుతున్నట్లు విప్, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. ప్రజల మద్దతుతో మూడోసారి అసెంబ్లీలో అడుగు పెట్టి మరో అయిదేండ్లు వారి సేవలో తరిస్తానన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పీజే



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారితో విప్ గాంధీ, కార్పొరేటర్ వెంకటేశ్

ఆర్ నగర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో విప్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు పీజేఆర్‌నగర్‌లో వారికి గులాబీ కండువాలు కప్పి విప్ గాంధీ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

గాంధీకి హ్యాట్రిక్ విజయాన్నందిద్దాం..

మియాపూర్, నవంబర్ 19 : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా కార్పొరేటర్లు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు మియాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, గాంధీ కుమారుడు అరెకపూడి పృథ్వీ, వివేకానంద నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు.

పేదలకు మేలు చేసే బీఆర్ఎస్‌నే గెలిపిద్దాం

కొండాపూర్, నవంబర్ 19 : అన్ని వర్గాలకు అండగా ఉంటూ, పేదల అభ్యున్నతికి మేలు చేకూర్చే బీఆర్ఎస్ పార్టీని గెలిపిద్దామని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా ఆదివారం ఆయన డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మహిళా సాధికారత..

కార్పొరేటర్ మంజులరెడ్డి బీఆర్ఎస్‌తోనే మహిళా సాధికారత సాధ్యమని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చందానగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్

చందానగర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మంజులరెడ్డి

మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల, గాంధీ కుమారుడు అరెకపూడి పృథ్వీ

వివేకానందనగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

నలగండ్లలో భక్తిశ్రద్ధలతో ఛఠ్‌పూజ

నలగండ్లలో ఉత్తర భారతీయులతో కలిసి ఛఠ్‌పూజ మహోత్సవంలో పాల్గొన్న విప్ అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 19: ప్రతిమేట ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఛఠ్‌పూజ కార్యక్రమం ఆదివారం నలగండ్ల చెరువు సమీపంలో ఘనంగా నిర్వహించారు. బీహార్, జార్కండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఛండీఘడ్, గుజరాత్, రాంచీ ప్రాంతాల ప్రజలు కార్తీకమాసంలో జరుపుకునే పవిత్ర పండుగ కావడంతో పెద్ద సంఖ్యలో ఉత్తర భారతీయులు ఈ ప్రత్యేక ఛట్‌పూజ కార్యక్రమంతో ఏంతో ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఉత్తర భారతీయులతో కలిసి ఛఠ్‌పూజ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మీద మానవ మనుగడ కల్పిస్తున్న సూర్య భగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటు ఆయురారోగ్యాలు, ఆనందాలను ప్రసాదించాలని కోరుకోవడం ఈ పూజ ప్రత్యేకత అన్నారు. ఉత్తర భారతీయుల పండుగల్లో ఈ ఛఠ్‌పూజ ప్రత్యేక ప్రాదాన్యత సంతరించుకుందని తెలిపారు. నలగండ్ల పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ఉత్తర భారతీయులతో పాటు బీఆర్ఎస్ స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలల సాంస్కృతిక ప్రదర్శనలు

సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న చిన్నారులు

కొండాపూర్, నవంబర్ 19 : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన 'బాలల పండుగ' ఉత్సవాలు ఆదివారం ముగిసాయి. ఇందులో భాగంగా చిన్నారులు వేసిన పలు రకాల పెయింటింగ్స్, పలువురి గాత్ర, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 150 మంది చిన్నారులు పాల్గొని తమలోని ప్రత్యేక కళలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రదర్శనల్లో శేషం రమణ శిష్య బృందం వేణువునాదం, ప్రతిమ శశిధర్ శిష్య బృందం సంగీత విభావరి, డాక్టర్ రమాదేవి, రమణి సిద్ధి, దుర్గేష్ నందిని, అరుణ శ్రీనివాస్, మృణాళిని, లక్ష్మి నల్లమోలు, శ్రీనివాస్ శిష్య బృందాలు కూచిపూడి నృత్యాలతో అలరించారు. అనంతరం బాలలందరికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా ఆదివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలనీల్లో తిరుగుతు ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ కరపత్రాలను అందిస్తు పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ తదితరులు

– మాదాపూర్, నవంబర్ 19